# యేసుక్రీస్తు న్యాయ పీఠము
## పాఠము - 16

## "న్యాయ తీర్పు దినమందు ఎవరు తీర్పుతీర్చబడుదురు"

'ఏ విధముగా జరుగును ఏ అంశములు పరిగణలోనికి తీసుకొనబడును'

క్రైస్తవ జీవితము ఊహించనటువంటి సత్యములతో కూడు కొన్నది. దేవుని మార్గములు, మనుష్య మార్గముల వంటివి కావు. ఎందుకనగా మనుష్యులు పైరూపమును చూచెదరు కాని దేవుడు హృదయమును లక్ష్యపెట్టుచు అంతఃరాత్మలో పనిచేయుచున్నాడని దేవుని వాక్యము సెలవిచ్చుచున్నది. దేవుని సేవను ఫలవంతముగా చేయవలెనన్నచో నీ దృష్టిని శరీరానుసారమైన సంగతులకపై కాక ఆత్మీయమైన సంగతులపై ఉంచవలెను. నీవు ఆత్మీయమైన సంగతులపై దృష్టినుంచి, నిత్యమైన వాటి కొరకు జీవించుచు, తాత్కాలికమైన శారీరక క్రియలను వదలుట వలననే నీ జీవితమునకు అర్థవంతముగా నుండును. IIకొరింధి 4:18

నిత్యత్వమును గూర్చిన సంగతులపై నీ దృష్టిని నిలిపి, యేసుక్రీస్తు ప్రభువుకు నీవు లెక్క అప్పగించవలసిన, దేవుని సేవకుడవుగా నీ బాధ్యతను స్పష్ఠము చేయుట ఈ పాఠము యొక్క ఉద్దేశ్యము.

1. దేవుడు ఎవరికి తీర్పు తీర్చును?
   - a) ఈ భూమి మీద జీవించిన ప్రతి మనుష్యునికి దేవుడు తీర్పుతీర్చబోవుచున్నాడు. సామెతలు 29:26, హెబ్రి 9:27.
   - b) దేవుడు పాపమునకు కల్వరిలో తీర్పు తీర్చినాడు. ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచుట ద్వారా, నీ పాపముల కొరకైన నీ తీర్పునుబట్టి నీవు భయపడనవసరములేదు, ఎందుకనగా ఆయన (యేసుక్రీస్తు) నీవు పొందవలసిన తీర్పు ఫలమును భరించినాడు. (పాఠము 1 ని పరీక్షింపుము) Iపేతురు 2:24, IIకొరింధి 5:21, గలతీ 3:13.
   - c) నీ రక్షణ తరువాత, క్రైస్తవుడిగా, విశ్వాసివిగా ప్రభువైన యేసుక్రీస్తునకు సేవకుడవుగా, నీవు చేసిన పని తీర్పుతీర్చబడను. ఈ ప్రక్రియకు 'యేసుక్రీస్తు న్యాయపీఠము' అని పేరు. యేసుక్రీస్తును రక్షకుడుగా అంగీకరించినవారు మాత్రము ఈ ప్రక్రియలో చేర్చబడుదురు. IIకొరింధి 5:10, రోమ 14:10.

   <u>గమనిక</u>: రక్షణ లేని వారి కొరకు వేరొక తీర్పు నియమించబడియున్నది. దానిని 'మహా న్యాయ దవళ సింహాసనము' అని అనబడును.

## II

యేసుక్రీస్తు న్యాయ సింహాసనము ఎదుట దేని నిమిత్తము నాకు తీర్పు తీర్చబడును.

1) యేసుక్రీస్తు సేవకుడవుగా నీ పనిని బట్టి నీకు తీర్పు తీర్చబడును. Iకొరింధి 3:11-15
2) నీవు చేసిన పనికి మూలమైన నీ తలంపు మరియు నీ పని శ్రేష్ఠతను బట్టి తీర్పుజరుగును, పని విస్తారతను బట్టి తీర్పు జరుగదు.
   i. 'నీ పని విలువ ఎటువంటిది' Iకొరింధి 3:13
   ii. నీ తలంపులు, హృదయాలోచనలు పవిత్రమై, ప్రేమ కలిగినవై యుండవలెను. ఇది చాలా ప్రాముఖ్యము. మంచి తలంపులతో పని చేసినచో మంచి పని సులభముగా వచ్చును. Iథెస్సలోనిక 2:4, ఎఫెస్సి 6:6.
   iii. నీ బాధ్యతపై నీ దృష్ఠియుండవలెను కాని, ఫలితములపైన కాదు.

**III**

ఈ తీర్పు వలన శిక్షార్హ మైన ఫలితములు ఏమి?

1. ఈ తీర్పును గురించి దేవుని వాక్యము బైబిలు తెలియజేయుచు, 'దేవుని భయము' మనలను దేవుని సేవ చేయుటకు కదలించవలెననియు మరియు ఇతరులను ప్రోత్సాహపరచవలెననియు తెలియజేయుచున్నది. IIకొరింధి 5:11

   క్రైస్తవ విశ్వాసి నరకమునకు పోవుట అసంభవము కాని, ఆఖరి తీర్పు విషయమై అత్యంత జాగ్రత్త వహించవలసిన సంగతులు కొన్ని వున్నవి.

   a) ప్రభువైన యేసుక్రీస్తు కొరకు ఆసక్తిగా జీవించనందుకు కొందరు విశ్వాసులు ఆయన ప్రత్యక్ష్యత దినమున సిగ్గు పడవలసి వచ్చును. Iయోహాను 2:28.
   b) కొందరి విశ్వాసుల పనులు శాశ్వతమైనవి కాక ఈ లోక సంబంధమైనవైనందున నష్ఠమును అనుభవింపవలెను. Iకొరింధి 3:15.
   c) యేసుక్రీస్తు కొరకు కాక లోకము కొరకు జీవించినారు కనుక బహుమానములు కోల్పోవుదురు. IIకొరింధి 5:10, గలతి 6:7-8.
2. పైకి కనపడు రూపములు చాలాసార్లు మోసకరమైనవని జ్ఞాపకము ఉంచుకొనుము.
   a) నీ జీవితములో గాని ఇతరుల జీవితములో కాని పై రూపమునుబట్టి మోసపోవద్దు. చాలమంది ప్రభువు సేవకులుగా కనబడుదురు. లూక 16:15, Iకొరింధి 1:27-31, మత్తయి 7:21-23.
   b) ఈ లోక సంబంధమైన బహుమానముల కొరకు కాక పరలోక సంబంధమైన బహుమానముల కొరకు ప్రయాసపడుము. నిజమైన ప్రభువు సేవకులు క్రీస్తు న్యాయపీఠము ఎదుటనే బయలు పడుదురు. మత్తయి 6:19,20; కొలస్సి 3:1-4

## IV

ఏ బహుమానములు పొందగలము?

క్రీస్తు న్యాయ పీఠము ఎదుట పొందు బహుమానముల వివరములు క్రొత్త నిబంధనలోని ఐదు కిరీటములను జాగ్రత్తగా చదువుట వలన తేటపడును.

1) నీతి కిరీటము - IIతిమోతి 4:8 - 'యేసుక్రీస్తు ప్రత్యక్ష్యతను అపేక్షించు వారికి దొరకును.'
   1. 'ఆమేన్, ప్రభువైన యేసుక్రీస్తు రమ్ము' అను మాటలలో దేవుని వాక్యము 'బైబిలు' ముగింపబడుచున్నది. ప్రకటన 22:20.
   2. నీ ప్రతి విధమైన ఆసక్తి అన్ని విషయములలో దేవుని కొరకైనదై ఉండవలెను. ఫిలిప్పి 1:23-24.
2) జీవకిరీటము - ప్రకటన 2:10 - హతసాక్షికి ఇవ్వబడు బహుమానము - హతసాక్షి కిరీటము.
   1. శోధన జయించు వారికి కూడా ఇవ్వబడునని యాకోబు 1:12 లో చెప్పబడుచున్నది.
   2. ఇది హతసాక్షి కిరీటమే, ఎందుకనగా నీవు స్వంత చిత్తమునకు మరణించినందున శోధన జయింపగలవు. రోమా 6:6-11.
3) అక్షయ కిరీటము - Iకొరింధి 9:25

   సాత్వీకము, నైపుణ్యము సంపాదించువారికొరకు సిద్ధపరచబడినది.
   1. Iకొరింధి 9:18-27 వచనము సాత్వీకము, ఆశానిగ్రహము అన్ని విషయములలో అనగా, శారీరిక, మానసిక మరియు ఆత్మీయ విషయములలో కలిగి, ఇతరుల ఎదుట సాక్ష్యార్ధముగా మనము ఉండవలెనని చెప్పుచున్నది.
   2. కొంతమందికి కొన్ని విషయమలలో కొరత వుండవచ్చును. పౌలు భక్తుడు ఈ విషయములో ఒక ఉదాహరణ. ఈ విషయమును జ్ఞాపకముంచుకొనుట వలన ఈ విషయములో సమతుల్యమును పొందగలము.
4) అతిశయ (ఆనంద) కిరీటము - Iథెస్సలోనిక 2:19 - ఆత్మలను సంపాదించువారి కిరీటము.
   1. యేసుక్రీస్తు కొరకు మనుష్యులను శిష్యులనుగా చేయువారికొరకు సిద్ధపరచబడినది. ఫిలిప్పి 4:1. ఇది ఆనంద కిరీటమని కూడా పిలువ బడినది. ఎందుకనగా, ఒక పాపి రక్షింపబడినప్పుడు పరలోకములోను మరియు భూమిమీదను ఆనందము కలుగును. లూకా 15:7, సామెతలు 26:5-6.
5) మహిమ కిరీటము - Iపేతురు 5:4 - కాపరి కిరీటము.

   దేవుని సంఘమునకు అనగా దేవుని ప్రజలకు కాపరిగా ఉండు వారి కొరకు సిద్ధపరచబడినది.
   1. సంఘకాపరులే కాక, రక్షింపబడిన వారందరు, సువార్తను ఇతరులకు బోధించుట యందు పని కలిగి యుండవలెనని క్రొత్త నిబంధన స్పష్ఠముగా తెలియజేయుచున్నది. ఎఫెస్సి

4:11-16. ఈ విధముగా చేయుటకు, దేవుని భయము కలిగిన ఇష్ఠపూర్వకమైన హృదయము కావలయును. ఆదికాండము 40:8, సామెతలు 25:14, Iకొరింధి 2:12-16.

## V

ప్రాధమిక ప్రశ్నలు.

(అ). 'క్రీస్తు న్యాయ పీఠము' విషయమై నేనెందుకు పట్టింపు కలిగి ఉండవలెను.

1) యేసుక్రీస్తు ప్రభువు మనలను పరలోకమునకు తీసికొనిపోవుటకు త్వరలో తిరిగి రానై యున్నాడు. మనము ఆయన రాకడ కొరకు ఎదురు చూచుచున్నప్పుడు, మనము ఆ అద్భుతమైన రక్షకుని గురించిన రక్షణ వార్తను, లోకస్తులకు తెలియజేయవలయును. ఆయన రాకడను మనము ఆపేక్షించి, ఎదురుచుచున్నప్పుడు మనము అలవాటు చేసికొనవలసిన మంచి గుణములను ఈ క్రింది వాక్యములలో చూచుచున్నాము.

   అ. ఓర్పు - యాకోబు 5:7-8, IIధెస్సలోనిక 3:5

   ఆ. సమాధానము - 1ధెస్సలోనిక 4:13-18

   ఇ. సంతోషము - 1ధెస్సలోనిక 2:19

   ఈ. పరిశుద్ధత - 1ధెస్సలోనిక 3:13, Iయోహాను 3:1-3

   ఉ. ధైర్యము - ఫిలిప్పి 1:6, Iయోహాను 2:28

   ఊ. పరిచర్యలో మెలకువ - 2తిమోతి 4:1-8

   ఎ. నీతిగలిగిన జీవితము - తీతు 2:11-14

   ఏ. అనానుకూలమైన సమయములోనైనను విశ్వాసము - Iపేతురు 1:5-7

2) ఈ లోకమందు నీవు పొందిన బహుమానములన్నియు తాత్కాలికము మరియు నశించిపోవునవి. క్రీస్తు న్యాయ పీఠము వద్ద నీవు పొందు బహుమానములు నిత్యత్వముకొరకైనవి మరియు ఎన్నడును నశింపనివి. IIకొరింధి 4:17, 5:4.

3) ఎల్లప్పుడు క్రీస్తు న్యాయ పీఠముపై దృష్ఠి నిలుపుటవలన, నీకు సహజముగానే దేవుని సంతోషపరచవలెనన్న ఆశ, ఆసక్తి ఏర్పడి, అభివృద్ధిపొందును. మనుష్యులను సంతోషపరచవలెనన్న ఆశ నశించిపోవును. ఇటువంటి దృక్పధమును అలవాటు చేసికొన్నచో ఎదురింపును, విమర్శలను సులభముగానే జయింప వచ్చును. 2కొరింధి 5:6-9, 1కొరింధి 7:23.

ముఖ్యాంశములు:

పేరు.:...............................................................................................

1) యేసుక్రీస్తు న్యాయపీఠము ఎదుట ఏ గుంపు జనులు విమర్శింపబడి, తీర్పు తీర్చబడుదురు.

2) యేసుక్రీస్తు న్యాయ పీఠము ఎదుట ఏ విషయమై నీవు తీర్పు తీర్చబడుదువు?

అ.

ఆ.

3) యేసుక్రీస్తు న్యాయ పీఠము గురించి, నీవు ఏఏ విషయములను బట్టి శ్రద్ధ వహింపవలెను. వాటిని వ్రాయుము.

అ.

ఆ.

ఇ.

4) నిజమైన యేసుక్రీస్తు సేవకులు తీర్పు దినమున బయలుపరచబడుదురు. వేషధారులును చూపించబడుదురు. ఏ ప్రాతిపదికన ఈ సంగతి స్పష్ఠము చేయబడును. వాక్యమును ఉదహరించుము.

5) యేసుక్రీస్తు ప్రభువునకు నమ్మకముగా సేవించువారికి ఆ తీర్పు దినమున బహుమానములు ఇవ్వబడును. విశ్వాసికి ఇవ్వబడు ఐదు కిరీటములను ఉదహరించుము. మరియు ఎందునిమిత్తము ఇవ్వబడుచున్నవో వ్రాయుము.

అ.

ఆ.

ఇ.

ఈ.

ఉ.

6) ఒక క్రైస్తవ విశ్వాసి యేసుక్రీస్తు నందు దృష్ఠి నిలుపునప్పుడు కొన్ని కావలసిన, అవసరమైన గుణములు ఎర్పడి అభివృద్ధి పొందును. వాటిని ఉదహరించుము.

అ.

ఆ.

ఇ.

ఈ.

ఉ.

ఊ.

ఎ.

ఏ.

7) ఈ లోకమందు నీవు పొందు బహుమానములకును, క్రీస్తు న్యాయ పీఠము ఎదుట నీవు పొందు బహుమానములకును ఉన్న వ్యత్యాసము ఏమిటి?
8) యేసుక్రీస్తు ప్రభువునందు ఎడతెగక నీవు దృష్టి నిలిపినచో నీకు కలుగు లాభమేమి.?
9) ఈ పాఠము యొక్క ఉద్దేశ్యమును క్లుప్తముగా వర్ణించుము.

ముఖ్యమైన కంఠత వాక్యములు
IIకొరింధి 5:8-9, Iయోహాను 2:28, లూకా 16:15

అవును/కాదు
1) దేవుడు క్రైస్తవ విశ్వాసులను వారి పాపములకై తీర్పు తీర్చును.
2) వారి తలంపులతో నిమిత్తము లేకుండ విశ్వాసులు వారి వారి పని నిమిత్తమై తీర్పు తీర్చబడుదురు.
3) మన బహుమానములు మరియు మన నష్ఠములన్నియు ఈ జీవితములోనే కలుగును.
4) మనుష్యులందరు ఒకేసారి తీర్పు తీర్చబడుదురు.

ఈ పాఠము పైగాని మరే పాఠము పైగాని ఏదేని ప్రశ్నలున్నచో తెలుపవలసినది.